## కామెడీ కథ

రమణగాడంటే జాలిపడటం తప్ప ఏం చేయగలను? వాడి పొట్లు చూస్తుంటే గుండె అంజలి గొంతు విని, శారద సినిమా చూసిన ఫీలింగ్‌కి లోనై, రోడ్ మీద తెగిన నల్లాపైపులా ధారై కంటి ద్వారా చిమ్ముతుంది. మన దేశంలోని సినిమా పోలీసుల్లా నా చదువూ తెలివితేటలూ ఎందుకూ పనికిరాని స్థితి. టీవీలో డ్యాన్సర్‌లా 'ఫ్' అనేసి నీళ్లు వదులుకోమని సూచనలిచ్చే పరిస్థితి.

విషయం ఏమిటంటే-

ఎవరో తట్టిలేపినట్లై ఉలిక్కి‌ప‌డి కళ్లు తెరిచాను. అంతలోనే పొద్దున్నే బందిపోట్లు వేసిన శాల్తీ ఫొటో గుర్తుకువచ్చి కళ్లు అప్రయత్నంగా మూసుకుపోయాయి. ఓ చేయి బలంగా నా భుజం తడుతోంది. ''ప్లీజ్ నన్నేమీ చేయకండి. ప్రసాదుగాడి డబ్బులు బీరువాలో వున్నాయి. తాళాలు ‌మెట్లకింద గులాబీ చెట్టు కుండీ కింద వున్నాయి.''

ధైర్యంగా సగం కన్ను తెరిచి నాకు ప్రాణాలు నోట్లోంచి పోవడం అంటే తెలిసివచ్చింది. చీకటిలో కలిసిపోయిన మొహం, సర్ఫ్ అడ్వర్‌టైజ్‌మెంట్ పళ్లూ...

''మె మె'' మీకు పుణ్యం వుంటుందికి షా.క. (షార్ట్‌కట్) అది.

''లేవరా. లెమ్మంటే మేకలా అరుస్తావేంట్రా? నా డబ్బులు ఎక్కడున్నాయో చెప్పేసి ప్రాణాలు కాపాడుకుంటావా? మా నాన్నే... దాని సంగతి తరవాత చూస్తానుకానీ ముందు లే'' అన్నాడు ప్రసాదు.

వాడు మామూలుగా మాట్లాడితే గొంతు కీచుమంటుంది కానీ అదేమి విచిత్రమో గుసగుసలాడితే కంచుకంఠం అవుతుంది. వాడి గంభీర స్వరానికి నిద్ర ఎగిరిపోయింది.

వరండా దాటి పెరట్లోకి అడుగుపెట్టేము ఇద్దరమూ. నగరంలో బందిపోట్ల బెడద ఎక్కువగా వుంది. ప్రతి పత్రికలోనూ వాళ్లను తప్పించుకోవడానికి ఉపాయాలూ, చిట్కాలూ

''మా ఇంట్లో ఏమీ లేవు, మీ‌ మీద ఒట్టు'' అని తన పత్రికలో అడ్వర్టైజ్‌మెంట్ ఇమ్మని ఓ చిరు పత్రిక సలహా. తలుపులన్నీ బార్లా తెరిచి తొంగుంటే ఇంట్లో ఏమీ లేవని నిశ్చయించుకుని దొంగలు రారని మరో పత్రిక చిట్కా. అన్ని వీధి కుక్కలని కిడ్నాప్ చేసి మన వీధిలో వుంచుకుంటే మంచిదని కొంత మంది సలహా.

# 206
# (అనే అస్థిపంజరం కథ)

టీవీ ఆన్ చేసి ఉంచి ఏ తెలుగు ఛానెల్ పెట్టినా అరవ డబ్బింగ్ గోలకి పురుగు కూడా రాదని భాషాభిమానుల గోల. తలుపు తీసినవాడికే దెబ్బల వడ్డింపని చదివింది గుర్తుకొచ్చి, వాడి వెనకాలే వుండిపోయాను. బయట లావుపాటి మబ్బు ప్రియురాలి కౌగిట్లో నలుగుతున్న చంద్రుడు చీకటిని పంచుతున్నాడు. పెరట్లోని ఆటక మీదకి ఓ వెదురుబద్ద ఎక్కి, దిగీ నానా పాట్లు పడుతూంది. బజార్లోని కొత్తపత్రిక సర్క్యులేషన్‌లా నేనూ వణికిపోతూ ప్రసాదుగాడి భుజం పట్టేసుకున్నాను.

''పిరికి వెధవా'' ఖంగుమంది వాడి గుసగుస. వాడి పదాల విసురుకు అప్పుడే వీచిన పిల్లగాలి తోడై, వెదురుబద్దని బలంగా తాకింది. అంతే!

విసురుగా వెనక్కి పడబోయి, గాలి తాకిడికి పల్టీలు కొడుతూ వుండిపోయాడు. నేల పడిన ఈనుపుల్లలా వున్నాడు వాడు. పొట్ట కొత్తచీపురు పిడి, తొడలు చీపురుకి తొడిగే రేకుగొట్టాలు. రెండు బుగ్గలూ అతుక్కుపోయి నోట్లో స్థలం చాలక పళ్లు బయటికి వచ్చేశాయి. వాడిని నేను చాలాసార్లు మోడల్‌గా ఉపయోగించాను, అనాటమీ పరీక్షల కుర్రాళ్లకి అస్థిపంజరం కావాలంటే. చర్మం శరీరానికి బిగుతుగా అతుక్కుపోయి, అక్కడక్కడ కండపట్టి వుం‌టా‌డు వాడు. వాడే మా రూమ్మేట్ రమణ.

పొట్టిగా, పీలగా వుండే వాడికి 'కరోడ్పతీ' ఓ‌క అయిపోవాలని కోరిక. బిగ్ బి లాంటి పర్సనాలిటీ కోసం వాడూ చేయని ప్రయత్నం లేదు. మొక్కని దైవం లేదు.

ఎదురుగా వున్నది పిశాచాలు కాకుండా రమణగావడంతో ''ఒరేయి 206'' అని ఆనందాతిశయాశ్చర్యోద్వేగోద్రేకంతో అరిచేను. అది బస్సు నెంబర్ కాదు, రమణగాడి నిక్‌నేమ్. మాకందరికీ తలా ఒక ముద్దుపేరుంది. ప్రసాద్‌గాడి పూర్తిపేరు రాసేందుకు సరిగ్గా మూడు పంక్తులు కావాలి.

కారు లేనివాడు కార్లెస్స్, కేర్ లేనివాడు కేర్లెస్ కనక ఒళ్లంతా ఉబ్బి మెడ మాయమైన, నెక్కులేని ప్రసాద్‌గాడు నెక్లెస్. రమణ ఒంట్లో ఎముకలన్నీ చక్కగా లెక్క పెట్టేయవచ్చు కాబట్టి వాడు, వాడి ఎముకల సంఖ్యతో పిలవబడతాడు- 206- అస్థిపంజరం అన్నమాట.

నా భావాలు వాడిని కదిలించలేదు. వాడు గ్యాస్ సిలండర్ అయిపోయాడు. మొహం స్టవ్‌లా కందిపోయింది. కళ్లు బర్నర్లైపోయి మంటలు కక్కేయి. ఆ స్థితిలో వాడికి అనువంశికం గురించి చెప్పబోతే కస్సుమన్నాడు. ''మా తాతగారికి మరి పొడుగు పెరగకుండా ఆపరేషన్ చేశారు. మా నాన్న ఏ నిచ్చెన ఎక్కకుండా స్ట్రీట్ లైట్‌లు మార్చేవారు. మా అమ్మ సంగతి విను. తిరుపతి సగం వరకు ఎక్కి, ఇక ఎక్కలేక అక్కడినుండే శిఖర దర్శనం చేసుకుని వచ్చేసింది. మరి నా బ్రతుకెందుకిలా కాలిందో చెప్పి తగలడు.''

ఈలోగా శర్మగాడు ఆయాసపడుతూ అటక ఎక్కి పైనుండి జల్లెడ తీశాడు. అందులో టమాటాలు, మెంతులు, ఆవాలు, కొత్తిమీరా, కరివేపాకు.

''ఇవేమిట్రా'' శర్మ గద్దించాడు.

''టమాటాలు మంచంలో నానేసి, ఆ నీళ్లు నిలవకుండా జల్లెడ పట్టి, అందులో అరవై ఆవాలు, ముప్పై మెంతులు, లావేహ్యం అన్న చూర్ణం, పొడుగాఖ్యం అన్న లేపనం కలిపి తింటే'' నసిగాడు రమణ.


''కండేకరం అన్న పొడీ, పొష్టికం అన్న పొట్లం కలపలేదూ?'' విసుగ్గా అన్నాడు శర్మ. ''చెప్పు ఎంత తగలేశావ్?''

''ఏడు వందలు'' నసిగేడు రమణ.

మద్రాసు అమ్మ అవినీతి మాని దేశసేవ చేయవచ్చుగాక, బీహారు అయ్య పశుగ్రాసంలో డబ్బులన్నీ అనాథాశ్రమాలకి దానం చేయవచ్చుగాక, రమణగాడు లావెక్కడమూ, పొడుగు పెరగడమూ జరగదని నిశ్చయించుకున్నాం. ప్రసాదుగాడూ ఆ మాటే అనేశాడు.

''ఒరేయ్ రమణా! నిన్ను నీళ్లలో నానేసినా, దండానికి వేలాడదీసినా నువ్వు లావూ అవవు, పొడుగూ పెరగవు.''

''రాస్కెల్. నా జోలికి వస్తే మర్యాద దక్కదు''



ఉక్రోషంగా అరిచేడు రమ .

శర్మ కవ్వింపుగా అన్నా . ''నువ్వు ఒళ్లంతా తినే సోడా రాసుకుని మరిగే న ెలో కూర్చుంటే యాభై గ్రాముల వరకు పెరుగుత '' అని ఈసారి గొంతు తగ్గించి అనునయంగా అన్నాడు. ''పంజాబు సమస్య, కాశ్మీరు ప్రశ్న, అ ం అలజడి, ఆంధ్రా అవి నీతి- అన్నిటికీ పరిష్కారం వుందిరా! కానీ నీ ప్రాబ్లమే ఎప్పటికీ అపరిష్కృతం.''

మరో సెకండులో రమాంస భక్షకుడిగా మారిపోయే ా వున్న రమణని వదిలేయక తప్పలేదు మాకు.

★ ★ ★

ముగ్గురమూ ఆంధ్రులవడంతో జోద్‌పూర్‌లో కలిసి వుంటున్నాము. నేను మెడిసిన్, శర్మ ఇంజనీరింగూ, రమణ సి.ఎ.

ఎన్ని జరిగినా వాడు తన ప్రయత్నాలు మానలేదు, మానలేదు. ఆముదంతో ఆయిల్ పుల్లింగ్ చేస్తే ఫలితం వుంటుందని ఎక్కడో విని, అదీ చే . మరునాడు ఒంట్లో నీరంతా మునిసిపాలిటీ డీహైడ్రేషన్‌తో ఆసుపత్రిలో చేరాడు. ఆరు కాదు, వాడి గుండె చిల్లు పొడిచింది. నాలు బరువు తగ్గిపోయాడు. వాడి బాధ చూడ తోచిన చిట్కా చెప్పాను. పెళ్లైతే లావవు వెంటనే బొద్దుగా ముద్దుగా వున్న వెంకటలక్ష్మి వాడేశాడు.

డా. గంటి శ్రీరామచంద్రమూర్తి

ఆరు నెలల తరవా ద్దరూ మా గదికి వచ్చే

నికి.

''మీ వైద్యం మా ఆర నికి పనిచేయట్లా అన్న గారు'' నిండుగా నవ్వింది లక్ష్మి.

నాకు వెంటనే పొద్దున్న ర్చుకున్న కంప్యూటర్ సూత్రం గుర్తుకువచ్చింది. "SWAP"

'స్వాప్' రెండంకెల విలు అని తారుమారు చేసే సూత్రం అది.

''ఐడియా చెల్లెమ్మా'' యిన్‌స్టీన్ లెవెల్లో అరిచేను.

''నువ్వు తినే తిండి వాడికి పెట్టు, వాడు తినేది నువ్వు తిను.''

పదిహేను రోజులకి వెంకటలక్ష్మి ఇరవై కిలోల బరువు పెరిగింది. వాడు అ పదు తగ్గాడు, వెంకటలక్ష్మి డయిట్ తిండి-తిని.

స్వాప్ సూత్రం కలకత్తా అక్క పార్టీలా తుస్సుమంది. దీపం బాసు పార్టీలా వెంకటలక్ష్మి ఊరిపోతే తోడికోడళ్ల పేరున్నావిడ ప్మో గా వీడు బక్కచిక్కిపోయాడు.

వాడిని చూస్తే అస్సాం ఆ గుర్తువస్తుంది నాకు. అస్సాంలో నేలంతా పచ్చగా ఫ టుంది. ఆవులెప్పుడూ మేస్తూనే వుంటా ి. అయినా అవి ఆకారంలో మా రమణగాడికి తాతలు. ఎప్పుడూ డొక్క అంటుకుపోయి కనబడతాయి. తెలుగు టీవీ అనౌన్సర్లు ఉచ్చారణాదోషం లేకుండా, ఒక్క పదమూ ఇంగ్లీషు ముక్క లేకుండా మాట్లాడే రోజు చూస్తాను క వీడిని- ప్ఫ్ ప్ఫ్ ప్ఫ్ ప్ఫ్- అబ్బే లావె డమా? వీడా?

వాళ్లిద్దరూ కలిసి వెళ్లలేర ఆవిడ ఆటోలోనూ, వీడు స్కూటర్ మీదా. ఆవిడ శుక్లపక్ష చంద్రుడిలా డెవలప్ అయిపోతుంటే, వీడు అపో జిన్ కృష్ణపక్షంలో చేరి చిక్కి పావయ్యా ప.

★★★

హౌస్ సర్జన్సీ పూర్తయ క ఢిల్లీలో ఉద్యోగం దొరికింది నాకు. రమణగాడికి సైబరాబాద్‌లో ఉద్యోగం దొరికింది.

ఏడాది గడిచింది.

సైబరాబాద్ చిన్నప్పుడే ్ అవుట్ చేసిన నేను అక్కడ పీడియాట్రిక్ మావేశానికి హాజరయ్యేందుకు లాగ్ ఇన్ అవవల వచ్చింది.

రైల్వే స్టేషన్‌కి వచ్చిన శ ని పోల్చుకునేందుకు చాలా కష్టపడ్డాను నేను.


ఆజానుబాహువు విగ్రహం, రెండు గెడ్డాలూ, కళ్లకింద జోలెలు కళ్లని లో కి తోసిరాజనేశాయి.

గొంగళీ సీతాకోకచిలుక డం తెలుసుకాని ఇదేంటీ? ఇదెలా సాధ్యం?

ఇద్దరమూ ఒక ఆటోలో పట్టేందుకు చాలా కష్టపడ్డాం. ఆరడుగుల విగ్రహం, కండలు పట్టిన శరీరం. వాడిని చూస్తుంటే అద్భుతం జరిగినట్లనిపిస్తోంది.

''ఒరేయ్ కాసేపు ఆ నోరు మూసివుంచు లేకపోతే ఈగలు దూరతాయి'' అన్నాడు ఇంట్లోకి దారి తీస్తూ.

అయితే అక్కడ ఇంకో విశేషం ఎదురయింది నాకు. ఎండు మునక్కాడలా అయిపోయిన వెంకటలక్ష్మి, బలిసిన ఆంబోతులా రమణగాడు. ఏ SWAP సూత్రం పాటించారు?



ఇద్దరూ నా ఆశ్చర్యం చూసి ముసిముసి నవ్వులు నవ్వుతారేగానీ ఏమీ చెప్పరు.

నేను మంచినీళ్లు అడిగితే కూల్‌డ్రింక్ ఇచ్చేశారు. స్నానానికి మూడు మగ్గుల నీళ్లిచ్చారు.

నాకా రహస్యం తెల్లవారుఝామున తెలిసింది.

నిశ్శబ్దంగా ఉన్న ప్రకృతిని ఇనప గొలుసు చప్పుడు చీలుస్తోంది. ఆడవాళ్లు పెళ్లిళ్లకి దంచుతూ పల్లెల్లో పాడే పాటప్పుడు వచ్చే ష్ అన్న శబ్దమూ...

నేను కుతూహలంగా కిటికీలోంచి బయటికి చూశాను.

## సంఘవి సంతోషం

**ఇక నా పని అయిపోయిందీ అని అనుకుంటున్న తరుణంలో తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ సరసన సెకండ్ హీరోయిన్ ఛాన్స్ కొట్టేశాను. చూశారా! నా లక్ అది. నన్నందరూ ఐరన్ లెగ్ అని అంటుంటారు. కానీ నా లెగ్గేమిటో తెలిసిందా? అన్నట్టు రెండు సాంగ్స్ కూడా వున్నాయండీ రజనీతో. ఈ ఇయర్ నా అదృష్టం బావుంది- అంటోంది సంఘవి. మొత్తానికి గడసరే!**

-ప్రియ

దూరంగా రమణ బోరింగ్ పంపు నిమిషానికి పన్నెండుసార్లు చప్పున కొడుతున్నాడు. అంత పెద్ద గొట్టంలోంచి నీళ్లు సినిమా హీరోల చందా డబ్బుల్లా సన్నగా, బొట్టు బొట్టుగా పడుతున్నాయ్. వాడు ఈ ఇంట్లో నింపవలసిన డ్రమ్ములూ, బకెట్లూ, టేంకూ గుర్తుకు వచ్చి నా గుండె జారి నాభిలో ఇరుక్కుపోయింది.

అందుకే వాడు హైదరాబాదుని కాని నీటి సమస్యని గానీ విమర్శిస్తే ఊరుకోడు. వాడు అమితాబ్‌లా అయిపోవడానికి కారణం అదేకదా!

నల్లా దగ్గరే బొట్టుగా పడుతున్న ధారతో గంటేడు అంట్లు కడిగింది లక్ష్మి. ఆ తరువాత ఇల్లు కడిగి, వంట మొదలుపెట్టి కిచెన్‌కి అంకితమై పోయిందది. ''మీ ఢిల్లీలో పనిమనుషులు దొరుకుతారా అన్నయ్యా?'' అంది అలసటతో కూడిన నవ్వుతో.

అందుకే కుర్రవాడు కేవలం కిలోన్నర బరువుతో ప్రీ మెచూర్‌గా పుట్టినా బెంగ పెట్టుకోలేదు వాడు. వాడికి హైదరాబాదులో నీటి కరవుమీదా, నీరు రాని బోరింగ్ పంపుల వైద్యం మీదా బోల్డు నమ్మకం. కొడుకు తనలా అయిపోతాడని తెలుసు వాడికి.

వెంకటలక్ష్మి తన ఆరేళ్ల కనకలక్ష్మి ఓవర్ వెయిట్ అంటే నవ్వేస్తుంది. దొరకని పనిమనిషి చిటికెలో ఎక్కువ బరువుని తగ్గిస్తుందని ఆమె విశ్వాసం.

నేను మాత్రం నా దగ్గరకు వచ్చే లావుపాటి పేషెంట్లకీ, బక్క చిక్కి ఉన్నవాళ్లకీ గాలి మార్పుకి హైదరాబాదు ప్రిస్క్రైబ్ చేయడం మొదలుపెట్టేను. *